# ఎవరీ శిశువు - బలవంతుడైన దేవుడు

(యెషయా 9:6 ఏలయనగా మనకు శిశువు పుట్టెను - బలవంతుడైన దేవుడు)

## A. ఎందుకు "శిశువు" బలవంతుడైన దేవుడుగా ఈ లోకంలో పుట్టాడో ముందుగా పరిశీలిద్దాం.

యెషయా కాలం నాటి పరిస్థితులు చూడగా బాధలును అంధకారమును దుస్సహమైన వేదనయు కలిగి ప్రజలు ఎంతో బలహీనులై పోయారు. ప్రజలందరూ గాఢాంధకారములోనికి తోలివేయబడి ప్రజల మెడ మీద కట్టుకర్ర వేయబడి, బరువైన కష్టాలనే కాడి మోయుచూ, వారినితోలువాని కొరడా దెబ్బలు తింటూ ఎంతో సొమ్మసిల్లి ఏమి చేయలేని స్థితిలో ప్రజలు ఉన్నారు. ఇటివంటి బలహీన స్థితిలో ఉన్న తన ప్రజలను విడిపించి తోలువాని కొరడాలు విరిచి ప్రజల మెడల మీద ఉన్న సాతాను కాడిని తొలగించుటకు కొరకు "బలవంతుడైన దేవుడుగా" కుమారుడు ఈలోకంలో జన్మించవలసి యున్నది. సాతాను భయకరమైన "మరణబలం" గలవాడు గనుక ఏ మానవుడు కూడా ఆ మరణ బలమును ఎదిరించలేని పరిస్థితి గనుక దేవుడు స్వయంగా దిగివచ్చి ఆ మరణబలమును నశింపజేసి ప్రజలకు విడుదల నిచ్చాడు గనుక ఆయన పేరు 'బలవంతుడైన దేవుడు" అని పెట్టబడింది. ఒక్క మాటలో చెప్పాలంటే, మరణబలం గలిగిన దుష్ట శక్తిని సంహరించాలంటే ఆ దుష్టుని చెరలోనుండి బయటకు రప్పించుటకు బలవంతుడైన దేవుడు అవసరం. అందునుబట్టి యేసు "బలవంతుడైన దేవుడు" అను పేరుగలిగి ఈలోకానికి వచ్చి ఎన్నో బలమైన కార్యాలు చేసి మరణబలం గల అపవాదిని నశింపజేశాడు.

## B. బలవంతుడైన దేవుడు అను పేరు ఎందుకు

1. యేసువంటి బలాఢ్యుడైన దేవుడు ఇంకొకరు లేరు: కీర్తన 89:8 యెహోవా, నీవంటి బలాఢ్యుడెవడు?

2. కుమారుని నోటిమాటలో బలం: ఎంతో బలమైన తుఫానును కూడా ఆయన ఒక్క మాటతో (వాక్యం ద్వారా) ఆపివేయగల బలాఢ్యుడు యేసు. మార్కు 4:39 అందుకాయన లేచి గాలిని గద్దించినిశ్శబ్దమై ఊరకుండు మని సముద్ర ముతో చెప్పగా, గాలి అణగి మిక్కిలి నిమ్మళ మాయెను.

3. కుమారుని వస్త్రంలో బలం: పండ్రెండు సంవత్సరాల నుండి రోగముతో బలహీన పడిన స్త్రీని ఆయన వస్త్రం బలపరిచినది. లూకా 8:43 ఆయన వస్త్రపుచెంగు ముట్టెను, వెంటనే ఆమె రక్తస్రావము నిలిచిపోయెను.

4. కుమారుని స్పర్శలో బలం: లూకా 13:11 పదునెనిమిది ఏండ్లనుండి "బలహీన పరచుదయ్యము" పట్టిన యొక స్త్రీ అచ్చట నుండెను. ఆమె నడుము వంగిపోయి యెంత మాత్రమును చక్కగా నిలువబడలేకుండెను. 13 ఆమెమీద చేతులుంచగానే ఆమె చక్కగా నిలువబడి దేవుని మహిమపరచెను.

5. కుమారుని బాహువు బలమైనది:* నిర్గ 13:3 యెహోవా తన బాహు బలముచేత దానిలోనుండి మిమ్మును బయటికి రప్పించెను.

6. కుమారుని నామము బలమైనది:* సామెతలు 18:10 *యెహోవా నామము బలమైన దుర్గము. * నీతిమంతుడు అందులోనికి పరుగెత్తి సురక్షితముగా నుండును

7. కుమారుని వివేచన శక్తి బలమైనది:* యోబు 36:5 ఆలోచించుము దేవుడు బలవంతుడు గాని ఆయన ఎవనిని తిరస్కారము చేయడు ఆయన వివేచనాశక్తి బహు బలమైనది

## C. ఆయన తన బలాన్ని మనకు ఇచ్చుటకే ఈలోకంలో జన్మించాడు.

ఆయన బలాన్ని మనకు ఇచ్చి మనలను బలపరుస్తాడు. యెషయా 41:10 "దిగులుపడకుము నేను నిన్ను బలపరతును". దేవుని వలన మాత్రమే మనకు బలమని ఆయన బలాన్ని పొందుకున్న భక్తులు యెషయ సమూయేలు దావీదు పౌలు మొదలగువారు ఈ క్రిందివిధంగా సాక్ష్యం చెప్పుచున్నారు. 1 తిమోతి 1:13 "నన్ను బలపరచిన మన ప్రభువైన క్రీస్తు యేసుకు కృతజ్ఞుడనై యున్నాను". 1 దిన 16:27 "బలమును సంతోషమును ఆయనయొద్ద ఉన్నవి". బలము ధరింప జేయువాడు ఆయనే అని దావీదు కీర్తిస్తున్నాడు. కీర్తన 18:32 "నాకు బలము ధరింప జేయువాడు ఆయనే" . 2సమూ 22:33 "దేవుడు నాకు బలమైన కోటగా ఉన్నాడు కీర్తన 68:28 నీ దేవుడు నీకు బలము కలుగ నియమించి యున్నాడు".

## D. కుమారుడైన యేసు యొక్క బలాన్ని మనం ఎలా పొందుకుంటాం

### 1.విశ్వాసము వలన బలము

రోమా 4:21 "దేవుని మహిమపరచి, ఆయన వాగ్దానము చేసినదానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి విశ్వాసము వలన బలము నొందెను".జెకర్యా 12:5 "అప్పుడు యెరూషలేము లోని అధికారులు యెరూషలేము నివాసులు తమ దేవుడైన యెహోవాను నమ్ముకొనుట వలన మాకు బలము కలుగుచున్నదని తమ హృదయమందుచెప్పు కొందురు".

### 2. యథార్థవంతులకు బలము

2 దిన 16:9 "తనయెడల యథార్థ హృదయముగలవారిని బలపరచుటకై యెహోవా కనుదృష్టి లోకమందంతట సంచారము చేయుచున్నది".;

### 3. సేవకులకు బలము

కీర్తన 86:16 "నాతట్టు తిరిగి నన్ను కరుణింపుము నీ సేవకునికి నీ బలము అనుగ్రహింపుము".

### 4. దేవుని ప్రేమించు వారికి బలము

కీర్తన 18:1 "యెహోవా నా బలమా, నేను నిన్ను ప్రేమించు చున్నాను".

### 5. దేవుని కృప పొందిన వారికి బలము

కీర్తన 94:18 “నాకాలు జారెనని నేననుకొనగా యెహోవా, నీ కృప నన్ను బలపరచుచున్నది. + *6. పరిశుద్ధాత్మ పొందిన వారికి బలము”.

### 6. దేవునియందు ఆనందించు వారికి బలం

నెహెమ్యా 8:10 యెహోవా యందు *ఆనందించుట వలన మీరు బలమొందుదురు.*

## E. దేవుడు మనకిచ్చిన ఆత్మ బలాన్ని సాతానుడు మాయజేసి తొలగించువాడు కనుక ప్రార్ధనతో మెలుకువ కలిగి జాగ్రత్తగా ఉండాలి.

కీర్తన 31:10 “ నా బ్రదుకు దుఃఖముతో వెళ్లబుచ్చు చున్నాను నిట్టూర్పులు విడుచుటతో నా యేండ్లు గతించు చున్నవి నా  దోషమునుబట్టి నా బలము తగ్గిపోవుచున్నది  నా యెముకలు క్షీణించుచున్నవి”. ఉదా: సంసోను న్యాయా 16:5 “ ఫిలిష్తీయుల సర్దారులు ఆమె యొద్దకు వచ్చి ఆమెతోనీవు అతని లాలనచేసి అతని గొప్ప బలము దేనిలోనున్నదో, మేమేలాగు అతని గెలువ వచ్చునో తెలిసికొనుము”. న్యాయా 16:6 “కాబట్టి దెలీలానీ మహాబలము దేనిలోనున్నదో నిన్ను దేనిచేత కట్టి బాధింపవచ్చునో నాకు దయచేసి తెలుపుము”.

కాబట్టి ప్రియ స్నేహితులారా ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి ఆయనయందు బలవంతులై యుందాము. (ఎఫెస్సి 6:10) దేవుని బలాన్ని పొందుకున్న మనం సమస్తం చేయగలం. (ఫిలిప్పీ 4:13) మనలను బలపరచువాని ద్వారా సమస్తం చేయుటకు ప్రభువు తన కృపను మనకు సమృద్ధిగ అనుగ్రహించును గాక! ఆమెన్!!